వచ్చే ఎన్నికల్లో వైకాపాకు రాజకీయ సమాదే : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వచ్చే ఎన్నికలలో జగన్ రెడ్డికి ప్రజలు రాజకీయ సమాధి చేసేస్తారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. చంద్ర బాబు అరెస్టు ఖండిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరసన దీక్ష లో భాగంగా లీగల్ సెల్ విభాగం నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ న్యాయవాదులు న్యాయం కోసం పోరాటం విడ్డూ రంగా ఉందన న్నారు. కోర్టు కోర్టుకో న్యాయం, నాడు ఎన్టీఆర్ కోర్టు కోర్టుకు చట్టం అనడం సినిమాల్లోనే చూసాం అన్నారు. కోర్టులో సామాన్యులకు సైతం న్యాయం జరగాలని పెద్దల కోరిక అని, ఇప్పుడు సామాన్యులకు ఎక్కడ న్యాయం జరుగుతుందని, ఆరోజు పెద్దలు చెప్పే న్యాయం ఈరోజు కోర్టులో దొరకడం లేదనిపిస్తుందన్నారు. క్రింది స్థాయి నుంచి సుప్రీంకోర్టు వరకు ఎందుకు న్యాయం అలస్యం అవుతుందనే నా ఆవేదనని అన్నారు. ఎన్టీఆర్ చంద్రబాబు ఏనాడు తప్పుడు పనులు చేయలేదని, చేయండని చెప్పలేదన్నారు. ఫైబర్ నెట్ అనేది క్యాబినెట్ నిర్ణయం స్కిల్ డెవలప్మెంట్ పై గుజరాత్ వెళ్లి రమ్మని అప్పుడు కమిటీ వేసామని, త్రిబుల్ ఐటీ ఇడుపుల పాయలో కూడా స్కిల్ డెవలప్మెంట్ పెట్టాం వెళ్లి చూడాలనన్నారు. భారత దేశంలో ఎన్నో కేసుల్లో ఉన్న వ్యక్తి బెయిల్ మీద బయట తిరుగుతున్న ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి జైల్లో సమస్య వచ్చి నప్పుడు పర్సనల్ డాక్టర్ అను మతించవచ్చు కదా అన్నారు. చంద్రబాబును హతమార్చడానికి కుట్ర పన్ను తున్నారని బయట మాట్లాడు కుంటున్నారని, అదే జరిగితే పరిస్థితి ఏంటన్నారు. సొంత బాబాయిని హత్య చేసిన వ్యక్తి ఇలా చెయ్యడని నమ్మకం ఏంటన్నారు. చంద్రబాబు ఉన్నంత కాలం ఆయన విలువ తెలియలేదని, ఈ దుర్మార్గుడు గెలిచిన తర్వాత చంద్రబాబు విలువ తెలిసిందని, 98 దేశాల్లో చంద్రబాబు కోసం ధర్నా చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ దుర్మార్గుడికి రాజకీయ సమాధి కట్టాలన్నారు. అమర్నాథ్ మంత్రి అయ్యాక ఈ జిల్లాకి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మరో మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి, విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు, జీవీఎంసి ఫ్లోర్ లీడర్ పిలా శ్రీనివాసరావు, విశాఖ పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రెడ్డి నారాయణరావు,లీగల్ సెల్ నాయకులు పిఎస్ నాయుడు ఎస్వి రమణ,వెన్నెల ఈశ్వరరావు ఎస్ సతీష్ కుమార్,బత్తి రాజశేఖర్ ధర్మాల దుర్గాప్రసాద్, ఏవి లెనిన్ పల్క శ్రీరామ్ మూర్తి,లల్లిని,పి కిరణ్ కుమార్, కే.అప్పల నాయుడు, సనపల రమేష్ కుమార్, నరేష్ కుమార్,మహిళ నాయ కురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, ఆదారి మంజు, పోతల రవణమ్మ, సుకల రమణమ్మ పాల్గొన్నారు.

ఓటరు సర్వే నిర్వహించలేదు... సమగ్ర విచారణ జరిపించండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విష్ణుమూర్తి

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోని దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీలలో ఇంటింటా చేయవలసిన ఓటరు సర్వే నిర్వహించలేదని దీనిపై సంబంధిత శాఖ ఉన్నతాధికారుల సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఓటర్ సర్వే నిర్వహించాలని సూచించినప్పటికీ సంబంధిత ఉద్యోగులు ఎక్కడో కూర్చుని సర్వే పూర్తి చేసినట్లు చెప్పు కొస్తున్న విధానం సరైంది కాదని, ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి సర్వే నిర్వహించని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

సమస్యలపై సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించాలి

విశాలాంధ్ర - పరవాడ : ఫార్మాసిటీలోని యూజియా కంపెనీ ప్రారంభోత్స వానికి ఈ నెల16న పరవాడ రానున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి ప్రకటన చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడలో శనివారం సీఐటీయు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడారు. ఫార్మాసిటీలో భద్రతా ప్రమాణాలు పాటించి కార్మికులకు రక్షణ కల్పించాలన్నారు. కనీస వేతనాలు జీవో సవరించాలని, ఫార్మా నిర్వాసితులకు స్థానికులకు 75శాతం ఉపాధి కల్పించాలని. కాలుష్యం కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామాన్ని తరలించాలని, మత్స్యకారులకి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాంకీ యాజమాన్యం చెరువులు కాల్వల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని కాలుష్యంగా మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యలతో పాటు బొగ్గు లారీల కాలుష్యంపైనా ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటీయు జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, నాయకులు వివి రమణ, వివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 21, 31లను రద్దు చేయాలి ఏఐటియుసి

విశాలాంధ్ర - ఎలమంచిలి : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 21, 31 లను ప్రవేశపెట్టి ఆటో, మోటార్ రంగాల కార్మికులపై ఆర్టిఏ, పోలీసు వారితో కేసులు రాయిస్తూ అధిక జరిమానులు వసూళ్లు చేస్తున్నారని తక్షణమే ఆ జీవోలను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆటో మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె.రహిమాన్, అనకాపల్లి జిల్లా ఆటో అండ్ మోటార్ యూనియన్ జిల్లా కార్యదర్శి గని శెట్టి. ఏసుదాసు డిమాండ్ చేశారు.ఎలమంచిలి ఏరియాలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశం కాంప్లెక్స్ వద్ద జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రమాదాల నివారణ పేరుతో గజిట్ నోటిఫికేషన్ 894, తీసుకువచ్చి వందల్లో ఉన్న ఫైన్లు వేళల్లో, వేళల్లో ఉన్న ఫైన్లు, లక్షల్లో ఉన్నాయని దీనికి అనుసంధానంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో 894, గజిట్ , నోటిఫికేషన్ తీసుకొచ్చి దీనికి అనుసంధానంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 21, 31 లను ప్రవేశపెట్టి ?100,ఉన్న ఫైన్లు ?1,000 వేలల్లో ఉన్న ఫైన్లు లు ?10,000 నుంచి లక్షల్లో, ఫైన్ లు రాస్తున్నారని, సూచించారు. ఆటో మోటార్ రంగా కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21,31 లను రద్దు చేయాలని, రోజువారి పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టి పరిధిలో తేవాలి. ఎలమంచిలి ఏరియాలో అన్ని ప్రాంతాల్లో ఆటో, మోటార్ వాహనాలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలి డిమాండ్ చేస్తూ ఈనెల రాష్ట్రవ్యాప్తంగా 18-10-2023న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ఆటో మోటార్ వర్కర్స్, ఫెడరేషన్ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్సఅంత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏ.నాగు బి .అప్పలనాయుడు, గొర్రెల రాము, పినుకేసు తదితరులు పాల్గొన్నారు.

అయ్యా ఈఓ గారు పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర - సింహాచలం : సింహాద్రి అప్పన్న స్వామివారి దేవస్థానం కు ఉపాలయంగా అటవీ మార్గంలో కొలువుదీరిన భైరవ స్వామికి శనివారం వేలాది మంది భక్తులు అమావాస్య పూజలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. శనివారం వేకువజాము మూడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిశా, తెలంగాణ, కర్ణాటక నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులు సుమారు కిలోమీటరువరకు క్యూలో బారులుతీరి కనిపించారు. భైరవస్వామిని దర్శించుకున్న అధిక శాతం భక్తులు అమృతకలశాలను మొక్కుబడులుగా సమర్పించడంతో పాటు పంచామృతాభిషేకాలు జరిపించుకున్నారు. సర్వగ్రహ దోష నివారణార్థం ఆలయ పరిసరాల్లో గుమ్మడి దీపాలు వెలిగించారు. భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన ఈవో.శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు ఏఇఓ నరసింహరాజు బృందం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. కానీ అటు అటివి శాఖ, దేవాదాయ శాఖ పర్యావరణానికి (పచ్చని చెట్లకు), అటవీ ప్రాంతంలో సంచరించే వన్య ప్రాణులను కాపాడేందుకు బూడిద గుమ్మడికాయ, ఉప్పు వడరాదని బోర్డులు ఏర్పాటు చేసిన గుత్తేదారు వ్యాపారం కోసం నిషిద్ధమైన వస్తువులు అమ్మటం వలన భక్తులు బూడిద గుమ్మడికాయ, ఉప్పు దీపాలు వెలిగిస్తున్నారు. ఆ సమయంలో ఇక్కడ అవి నిషిద్ధమని భక్తులకు చెప్పే నాథుడు కరువయ్యారు. ఈ విషయం పై ఈఓ తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల కేంద్రం ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. స్థానిక వ్యాయామ ఉపాధ్యా యుడు కె. శ్రీను మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ పట్నం జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్- 14 విభాగంలో కె. ఫణీంద్ర, బాలికల విభాగంలో కె. వాణి దుర్గ, అండర్ - 17 బాలుర విభాగంలో కె. ప్రసాద్, బాలికల విభాగంలో కె. కావ్య రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం.ఎస్. సత్యనారాయణ, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంత పరిధి 59 వ వార్డు వాయు పుత్ర నగర్ నెహ్రూ నగర్ ఏరియాలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది శనివారం నిర్వ హించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కాండ్రేగుల స్వచ్ఛ ఆంజనేయ మరియు గుడాల రాంబాబు మరియు గండ అప్పారావు మరియు గండి రమణమ్మ జయ శ్రీదేవి పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్టి కమిషన్ మెంబర్ కొర్ర రామలక్ష్మి దృష్టికి టూరిజం కార్మికుల సమస్యలు వినతి

విశాలాంధ్ర - అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కొర్ర రామలక్ష్మికి శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం నీ అందజేశారు అనంతరం వారితో తెచ్చిన సమ్మె నోటీసులు కూడా వారు అందజేశారు ఎందుకు స్పందిస్తూ ఆమె పై అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి మాట్లాడుతానని సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో టూరిజం యూనియన్ నాయకులు కిలో సోమేశ్ గురు నగేష్ తదితరులు పాల్గొన్నారు

జగతా శ్రీనివాస్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన పాయకరావుపేటకు చెందిన జగతా శ్రీనివాస్‌కు నియోజవర్గంలోని పలువురు నాయకులు ఘన సన్మానించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోటవురట్ల మండల అధ్యక్షుడు నడింపల్లి నూకరాజు ఆధ్వర్యంలో జగతా శ్రీనివాస్ సమక్షంలో కొప్పెర్ల వెంకటపతిరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, కర్రి హేమంత్, బర్రె జగన్నాథం, ప్రసాద్, వీర్రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచ గ్రామాల సమస్య పరిష్కరించాలంటూ పాదయాత్ర

విశాలాంధ్ర - పెందుర్తి : పంచ గ్రామాల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పురుషోత్తపురం నుండి గోపాలపట్నం బంక్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి టీ.వీ. కృష్ణంరాజు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పంచ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. ఎమ్మెల్యే అదిప్ రాజు అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్లామని, సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చి, నేటికి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 96- 97 లో తప్పుడు పట్టాలు ఇచ్చారని, ఆర్డిఓ వాటిని రద్దు చేశారని పేర్కొన్నారు. 2014లో కూడా ఒక కమిటీ వేశారని, ఆ కమిటీ పంచ గ్రామాల ప్రజలకి అనుకూలంగా రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. 1903 గిల్మన్ రికార్డు ప్రకారం అక్కడ ఉన్న 1785 ఎకరాల్లో ఉన్న రైతులు ఆ భూములలోనే ఉంటున్నారని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వస్తున్నారు, వెళ్తున్నారు కానీ ఈ సమస్య పై స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈనెల 24 తర్వాత విశాఖలో పరిపాలన చేస్తానంటున్న సీఎం జగన్మోహన్రెడ్డి ఈ సమస్యని పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అరుణ్ కుమార్, పి రామారావు, సిహెచ్ఎస్ గోపాలకృష్ణ, మాధవరావు, మాధవరావు, విపిఎన్ బిబిఎన్ ప్రతాప్ ప్రతాప్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు

దసరా సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలకు సిఫారసు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : దసరా సెలవుల్లో భాగంగా అనకాపల్లి జిల్లాలో గల అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి తెరవడానికి వీలులేదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోని ప్రభుత్వ, కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు వర్క్ షాపులు,సిలబస్ పూర్తి కాలేదని నెపాలుతో, పదో తరగతి ప్రత్యేక తరగతులు వంటివి నిర్వహిస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొస్తే అటువంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ చర్యలు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్నామని చెప్పారు. ఎవరికి ప్రత్యేక మినహాయింపులు లేవన్నారు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు నేరుగా ఫిర్యాదు లను మండల, జిల్లా విద్యా శాఖాధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. 1098 చైల్డ్ లైన్‌కు, 1092 కాల్ సెంటర్‌తో పాటు secy .se.edn@gmail.com అలాగే apscpcr2018 @gmail.comలకు ఫిర్యాదులు అందించాలని సూచించారు.

హెటరో ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలం లో శనివారం నక్కపల్లి హెటిరో వారి ఆధ్వర్యంలో స్థానిక కేజీవివి స్కూల్ నందు పరిసరాల పరిశుబ్రత కార్యక్రమం హెటిరో వారి ఆధ్వర్యంలో పాఠశాలలు అభివృద్ధిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు కేజీబివి స్కూల్ అవరణ ఉన్న మొక్కలు, గదులు శుభ్రం చేశారు. ఇదే విధం గా నెలలో శనివారం రోజున పాఠశాల లు లేదా హాస్పిటల్ నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హేటరో ప్రతినిధులు యస్. రాజారెడ్డి,యస్. కుల్లా రెడ్డి, ఎమ్. సుబ్బారెడ్డి యస్. ఎస్. ఎన్. మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ వైస్ ప్రెసిడెంట్ వీసంరాజు, ప్రిన్సిపాల్ షాలిమ, హెటిరో ప్రతినిధులు హెచ్ ఆర్ టీమ్ గార్డెన్ టీం, హాస్టల్ టీం, సిఎస్ఆర్ టీం ప్రతినిధిగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - అరకులోయ : పాడేరు ఐటిడిఏ వారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కింద టైలరింగ్, కార్పెంటర్ , తాపీ కోర్సుల్లో యువతీ యువకులకు శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్థానిక మండల ఎంపీడీవో సిహెచ్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 తారీఖు వరకు దరఖాస్తులు ఆయా పంచాయతీ కార్యాలయంలో ఆసక్తి కలిగి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

కనకారావును వరించిన మరో రికార్డ్



విశాలాంధ్ర - పియంపాలెం : పంచెస్ ఇన్ వాటర్ పూల్ విభాగంలో కలాం వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించి భారతదేశానికి గుర్తింపు తెచ్చిన పెద్దిరెడ్డిల కనకారావు ను పలువురు ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా ఎవరూ సాధించని అరుదైన రికార్డులు సాధించడం ఆయన ఘనత. గత 20 ఏళ్లుగా మార్షల్ ఆర్ట్స్ లో ప్రత్యేక గుర్తింపు సంపాదించి అవార్డులు కొల్లగొట్టడం అతని సొంతం. పూర్తి వివరాల్లోకెళ్తే మహావిశాఖ 6వ వార్డు పరిధి ఆర్చెస్ కాలనీలో నివాసము ఉంటూ మార్షల్ ఆర్ట్స్‌పై మక్కువతో వివిధ రకాల ప్రతిభలు కనబరుస్తూ అవార్డులు రివార్డులు సంపాది స్తున్నారు. ఈ క్రమంలోనే వాటర్ పూల్‌లో ఏకధాటిగా 39 నిమిషాలు 19 సెకన్లు పాటు రికార్డ్ స్థాయిలో 6101 పంచులు చేశారు. దానిని సెప్టెంబర్ 30న కలాం వరల్డ్ రికార్డ్‌కు పంపగా శుక్రవారం ఎంపికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పెదిరెడ్ల కనకారావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్‌లో దేశం గర్వించదగ్గ మరిన్ని రికార్డులు సృష్టిస్తానని తెలిపారు, తనను ప్రోత్సహించి, అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కాఫీ పయూనిట్ యూనిట్‌ను పరిశీలించిన ఢిల్లీ బృందం

విశాలాంధ్ర - జిమాడుగుల : ఒక జిల్లా ఒక పంట అనే అంశంపై పరిశీలనకు ఢిల్లీ నుండి వచ్చిన ఇన్వెస్ట్ ఇండియా బృందం శనివారం జి మాడుగుల మండలం ఎం. నిట్టాపుట్టు గ్రామ సందర్శించి కాఫీ పల్పింగ్ యూనిట్ ను పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడి కాఫీ పల్పింగ్ విధానంపై అడిగితెలుసుకున్నారు. కాఫి సాగు, దిగుబడి మార్కెటింగ్ సదుపాయాలు పై ఆరా తీశారు. అటవీహక్కు పత్రాలు పంపిణీ రైతుభరోసా మంజూరుపై ఐటిడిఎ పి.వో.వి. అభిషేక్ వివరి ంచారు. ముందుగా గిరిజన రైతులు గిరిజన సంప్రదాయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీబృందం సభ్యులు సౌమ్య, ఆకాంక్ష, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వర రావు, కాఫీ బోర్డ్ డిడి రమేష్, జి.సి సి డి.ఎం సింహాచలం పాల్గొన్నారు.

తర్లువాడలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో తర్లువాడ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం లో భాగంగా భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు ప్రజలు పంచాయతీలు మంచినీటి కొళాయిలు ,విద్యుత్ స్తంభాలు, సైడ్ కాలువలు, స్మశాన వాటిక రోడ్లు మొదల సమస్యలను శాసన సభ్యులు దృష్టికి తీసుకు వచ్చారు. శాసనసభ్యులు సానుకూలంగా స్పందించి 45 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు .పంచాయతీకి సంక్షేమానికి అభివృద్ధి తెలిపి మొత్తంగా 15 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడప లవరాజు, సెక్రటరీ కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను బోట్ట రామకృష్ణ, సర్పంచ్ బిఆర్బి నాయుడు, భీమిలి యూత్ ప్రెసిడెంట్ ఎల్లాపు వెంకట జగన్, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి సానుకూలంగా ఉద్యోగులందరూ సహకరించాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : పరిశ్రమ 4.0 కాన్సెప్ట్‌ల అప్లికేషన్స్"పై ఐదు రోజుల నిరంతర విద్యా కార్యక్రమాన్ని నావల్ సైన్స్ టెక్నలాజికల్ లాబొరేటరీలో విజయవంతంగా జరిగింది. అత్యంత ప్రయోజన కరమైన ఈ కోర్సులో స్మార్ట్ మాన్యు ఫ్యాక్చరింగ్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆగ్మెంటెడ్ రియాలిటీ మొదలైన అధునాతన మాడ్యూల్స్ ఉన్నాయి. వీటిని ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు మరియు పరిశ్రమల నుండి ప్రముఖ వ్యక్తులు అందించారు. ప్రపంచస్థాయి ఆయుధాలను అభివృద్ధి చేయ డానికి మరియు భారత్ కు, అధునాతన దేశాలకు మధ్య ఉన్న సాంకేతిక అంతరాన్ని తగ్గించడానికి పరిశ్రమ 4.0 అంశాలను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను ఈ కోర్సు నొక్కి చెప్పింది. విశిష్ట శాస్త్రవేత్త డైరెక్టర్ జనరల్ (నేవల్ సిస్టమ్స్ మెటీరియల్స్) డాక్టర్ వై శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా ఈ వేడుకకు హాజరయ్యారు. పరిశ్రమ 4.0 కాన్సెప్ట్‌లు వంటి విధానాల ను అవలంబించి, ఆత్మ నిర్భర భారత్ వైపు పురోగమించాల్సిన అవసరం ఉందని దేశాభివృద్ధికి సానుకూలంగా సహకరించేందుకు ఉద్యోగులందరూ అధునాతన భావనలలో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. డైరెక్టర్ ఎన్ఎస్‌టిఎల్ డా. అబ్రహం వర్గీస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. క్రమపద్ధతిలో ప్రాజెక్ట్ గడువులను చేరుకోవడానికి ఇటు వంటి భావనలలో జ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేయడానికి ఉద్యోగులను ప్రేరేపించారు. డి.ఆర్.డి.ఓ ఉద్యోగులకు పరిశ్రమ 4.0 కాన్సెప్ట్‌లపై అత్యాధునిక రక్షణ సాంకేతికతలపై శ్రామికశక్తికి అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన ఏపి ఐదురోజుల కార్యక్రమాన్ని సైంటిస్ట్- ఎఫ్‌కోర్స్ డైరెక్టర్ యస్.మధు కిరణ్ పర్యవేక్షించారు. అధికారులు మరియు సిబ్బందితో కలిసి సైంటిస్ట్-జి టెక్నాలజీ డైరెక్టర్ (ప్రోటోటైప్ డెవలప్‌మెంట్) సి కేదార్‌నాథ్ హాజరయ్యారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

త్రాగునీటి బోర్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి : త్రాగునీటి బోర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ ఆయిన రాష్ట్రంలో సిపిఐ పార్టీ సర్పంచ్ ఉన్న ఏకైక పంచాయతీ అయినా అంజలీ శనివారం పంచాయతీ కొత్తమాడెం బంధ, కిటుముల పంచాయితీ బద్దెమెట్ట, జాజులపాలెం గ్రామాలలో ఆయా ప్రజల విన్నపం మేరకు అరకు ఎంపీ గొడ్డేటి మాధవి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి నిధులు కేటాయించగా ఆ పంచాయతీ సర్పంచ్ రాజబాబు చేతుల మీదుగా శనివారం కిటుముల ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మ, ట్రై కార్ డైరెక్టర్ లోవరాజు లతో కలిసి బోరు డ్రిల్లింగ్ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు అంజలి శనివారం సర్పంచ్ రాజుబాబు మాట్లాడుతూ మారుమూల పంచాయతీలలో నెలకొన్న త్రాగునీటి సమస్యను ఎదుర్కుంటున్న ప్రజలంతా అరకు ఎంపీ గొడ్డేటి మాధవి దృష్టికి ఆ సమస్యను తీసుకువెళ్లడంతో స్పందించిన ఆమె మండలంలోని అనేక పంచాయతీలకు తన పార్లమెంట్ నిధులు మంజూరు చేయడంతో బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభించుకోవడం శుభపరిణాము అన్నారు. ఈ సందర్భంగా వారితో పాటు గ్రామస్తులు ఎంపీ మాధవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుర్ల అప్పారావు, వనుము పోతురాజు, పాటి ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గొలుగొండ మండలంలోకి ప్రవేశించిన బీఎస్పీ బైక్ యాత్ర

విశాలాంధ్ర - గొలుగొండ : ఐదో షెడ్యూల్ సాధన కోసం బహుజన సమాజ్ పార్టీ(బియస్ పి) తలపెట్టిన బైక్ యాత్ర అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలోకి శనివారం ప్రవేశించింది. కసిమి, వడపర్తి గ్రామాల్లో ఆదివాసీలు బైక్ యాత్రకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఆదివాసీలను ఐదో షెడ్యూల్లో చేరుస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారన్నారు. మండలంలో నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాల్లో జీవిస్తున్న ఆదివాసీలు గిరిజన హక్కులు కోల్పోతున్నారని, వెంటనే ఐదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. నాతవరం మండలం ముగించుకొని గొలుగొండ మండలంలో రెండు రోజులపాటు ఆదివాసి గ్రామాల్లో బైక్ యాత్ర కొనసాగుతుందని, 16వ తేదీన నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, గుర్తించిన సమస్యలను స్పందనలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేసి, బైక్ యాత్ర ముగించుకోవడం జరుగుతుందని నియోజకవర్గ కార్యదర్శి సంజీవ్ వాడపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొల్లు గంగాధర్, కిల్లాడ సూరిబాబు,దేముళ్ళు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : కేజీహెచ్ మరియు ఆంధ్రా వైద్య కళాశాల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున శనివారం ఉదయం పరిశీలించారు. కేజీహెచ్ లో పనులను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ క్రమంలో కేజీహెచ్ లోని పలు వార్డులను ఆయన సందర్శించారు. కార్డియాలజీ, ఎం.ఆర్. ఐ. స్కానింగ్ విభాగంలో పనులను కూడా పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంలో క్యాజువాలిటీ, పీడియాట్రిక్ వార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు రోగులు, సహాయకులతో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, కేజీహెచ్ డిప్యూటీ సూపరింటెండేట్ పద్మజ, ఆర్.ఎం.ఓ. వాసుదేవ రావు, డా.రాధాకృష్ణ, డా.భవానీ శంకర్, డా.వాణి, ఏపీఎంఎస్ఐడీసి ఈఈ నాయుడు, ఎస్.ఈ. వియంఆర్.డిఎ బలరామ రాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మరియు జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం పాల్గొని శంకుస్థాపన చేశారు 87 వార్డులో సుమారుగా 2 కోట్ల 48 లక్షల 43 వేల రూపాయల వ్యయంతో పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపేందుకు జగనన్న ఎంతో కృషి చేస్తున్నారని అలాగే సంక్షేమ పథకాలు ప్రజలకు 99% అందాయని ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలకు పై దృష్టి పెట్టారని ఇంకా వార్డులోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శంకుస్థాపన జరుగుతాయని ఆయన అన్నారు జరిగిన ఏరియాలో . ఏకలవ్య వీధి,19.70 లక్షల వ్యయంతో ఆర్.సీ.సీ బాక్స్ కల్వర్ట్ .ముస్లిం వీధి, మస్జీద్ రోడ్ ప్రక్కన, 19.90 లక్షల వ్యయంతో ఆర్.సీ.సీ డ్రెయిన్ .కణితి-తెలుకుల వీధి, 18.90 లక్షల (యం.పీ లాడ్స్ నిధులు)వ్యయంతో కమ్యూనిటీ హాల్ పనులు.కణితి-గవర వీధి సీ. డబ్యూ. సీ - గవర వీధి రామాలయం రోడ్, 19.98 లక్షల వ్యయంతో యస్.డబ్యూ డ్రెయిన్స్.కణితి-గవర వీధి సీ. డబ్యూ.సీ - గవర వీధి రామాలయం అవతలి వైపు రోడ్,19.95 లక్షల వ్యయంతో యస్.డబ్యూ డ్రెయిన్స్. పవన్ సాయి హాస్పిటల్ నుంచి హైవె వరకు పార్ట్ -1 79.43 లక్షల పార్ట్ -2 వ్యయంతో వి.ఆర్.సీ.సీ - 70.57 లక్షల వ్యయంతో రిట్నైంగ్ వాల్ నిర్మాణం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వార్డు ఇంచార్జ కోమటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, క్లస్టర్ ప్రెసిడెంట్ బొడ్డ గోవిందా, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, చిత్రాడ వెంకటరమణ, బోండా గోవిందరాజులు, ఎన్నేటి రమణ, కోమటి రమాదేవి,ఎస్ పాపారావు, కే పారపల్లి, ప్రగడ శ్రీనివాస్, ఆదారి శ్రీను,కె.వి నారాయణ, ద్వారపూడి బ్రహ్మం, ఎస్ గణపతి, బి మోద నాయుడు, పిడుగు రమణ, ప్రగడ గోవిందరాజులు,దాక సత్తిబాబు, అప్పన్న,కరణం లక్ష్మి, జి పద్మ, కే కనక, రామలక్ష్మి, జీఎంసి డి ఈ ఏఈ , సచివాలయం సిబ్బంది సానిటరీ సిబ్బంది మరియు వార్డు ప్రజలు, నాయకులు, వై.యస్.ఆర్.సీ.పీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్స్, గృహ సారధులు పాల్గొన్నారు.

విశాఖ కేంద్రంగా 5 లక్షల ఉద్యోగాలు : పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ శ్రీనుబాబు గేదెల

విశాలాంధ్ర - విశాఖపట్నం : మేథోవలసలు ప్రమాదకరస్థాయికి చేరాయని, ఈ బ్రెయిన్ డ్రెయిన్ ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి శరాఘాతంగా మారిందని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని మేధావులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ మేథో వలసలు ఆవకపోతే మానవవనరుల కొరతతో పారిశ్రామిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు. విద్య-పారిశ్రామిక రంగాలు ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకున్నప్పుడే ఈ సమస్యకి పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశావరు. ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం జరిగిన ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ కనెక్ట్ కాన్ఫరెన్స్ లో పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ శ్రీనుబాబు గేదెల, ఏఐసీటీఈ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ బుద్దా చంద్రశేఖర్, ఎన్ ఆర్ డీసీ ప్రతినిధి డాక్టర్ బిజయ్ కుమార్ సాహు, ఎపెటా సీఈవో, విద్యావేత్తలు, పారిశ్రామిక ప్రముఖులు దాదాపు 500 సమావేశమై చర్చించారు. విశాఖలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక విద్యా సంస్థల నుంచి మెరికల్లాంటి విద్యార్థులకి స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన ఉద్యోగ-ఉపాధి అవకాశాలపై డాక్టర్ గేదెల శ్రీనుబాబు చర్చించారు. ఇతర రాష్ట్రాలలో అనేక సంస్థలు ప్లేస్ మెంట్లను ప్రోత్సహిస్తుండడంతో చాలా వరకూ మన రాష్ట్రం నుంచి విద్యావంతులైన యువత తరలిపోతున్నారని, లక్షల కోట్లు ఖర్చు చేసిన మానవవనరులు ఇతర రాష్ట్రాలు, దేశాలలో సేవలు అందించడం వల్ల ఏపీ కోలుకోలేని విధంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిహేనేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని కళాశాలలు, విశ్వ విద్యాలయాల నుంచి బయటకొచ్చిన విద్యార్థుల్లో 60 శాతం మంది ఇతర రాష్ట్రాలు, విదేశాలలో అవకాశాలు దక్కించు కుని వెళ్లిపోయారన్నారు. ఈ మేథోవలసలు ఎంత ప్రమాదకర స్థాయిలో ఉన్నాయంటే ఆంధ్రప్రదేశ్ లో విద్యాభ్యాసం పూర్తి చేసిన సుమారు 40 లక్షల మంది ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్ వేర్ నిపుణులుగా పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సాఫ్ట్ వేర్ నిపుణుల సంఖ్య 40 వేలు మాత్రమే. పదిహేనేళ్లుగా 50 లక్షల మంది మన రాష్ట్రం నుంచి మేథో వలస వెళ్లారని అంచనా. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెంట్రిక్ ఐటీ సర్వీసెస్, డిజిటల్ మార్కెటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న డొమైన్లు నాయకత్వంలో స్థానిక పరిశ్రమలలో స్థానిక విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా చేయాలన్నారు. స్కిల్‌తోపాటు స్థానికంగా ఉండి ఉపాధి పొందాలనుకునే యువత కోరుకునే పరిశ్రమలకు విశాఖను ఆకర్షణీయమైన కేంద్రంగా ఉంచడం ఈ సదస్సు లక్ష్యమని వివరించారు. ఇదే జరిగితే మన విద్యార్థులు జాబ్స్ కోసం ఇతర రాష్ట్రాల వైపు చూడకుండా స్థానికంగానే సెటిలయ్యే అవకా శాలుంటాయని పేర్కొన్నారు. రాబోయే సవాళ్లకు ఎదుర్కొనేలా మన విద్యార్థులను సిద్ధం చేయాల్సిన బాధ్యత ప్లేస్మెంట్ అధికారులు, ప్రిన్సిపాళ్లు, డీన్లు, అధ్యాపకులపై ఉందని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఇంజినీరింగ్ కాలేజీలు, ప్రొఫెషనల్ ఇన్ స్టిట్యూట్ లు,కాలేజీలు, పరిశ్రమల మధ్య సహకారం, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్‌కు ఈ సమావేశం వేదిక కానుందని పల్సస్ సీఈవో ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు 500 మంది కాలేజీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు, ప్రిన్సిపాళ్లు, యూనివర్సిటీ డీన్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా బయటకు రావాలంటూ పూజలు

విశాలాంధ్ర - చింతపల్లి : కక్షపూరితంగా నిందారోపణలతో అక్రమంగా అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో, అక్రమంగా పెట్టిన కేసుల నుండి కడిగిన ముత్యంలా బయటకు రావాలంటూ అల్లూరి జిల్లా జీకే వీధి మండలం దారకొండ గ్రామంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి దారకొండ దారలమ్మ అమ్మవారికి 108 దీపాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతం ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని జీవో నెం,3 తెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నాడు విభజన తరువాత నష్టపోయిన రాష్ట్రాని అభివృద్ధి చేసే చర్యలు, నిరుద్యోగ యువత కు ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యంగా అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు కోసం నిరుద్యోగ భృతి వంటి సంక్షేమ పథకాలు పెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. నష్టపోయిన రాష్ట్రాని అభివృద్ధి వైపు నడిపించిన చంద్రబాబు నాయుడు వంటి వ్యక్తిని ఆధారాలు లేని కేసులో అన్యాయంగా అరెస్టు చేయడం వైకాపా ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు నిదర్శనం అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఆయనను అక్రమ కేసులలో ఇరికించారని ఆమె ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహరిశలు తపించిన చంద్రబాబు నాయుడును 73 ఏళ్ల వయసులో ఇబ్బంది పెట్టడం వైకాపా ప్రభుత్వానికి తగునా అని ఆమె ప్రశ్నించారు. ఇబ్బందులను అధిగమించి త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా జనంలోకి వస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ పార్టీకి రాష్ట్రంలో ప్రజల నుండి వస్తున్న మద్దత్తుని చూసి ఓర్వలేక వైకాపా ప్రభుత్వం ఇటువంటి దుచ్చర్యలకు పాల్పడుతుందని ఆమె మండిపడ్డారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఎం.వి.వి ప్రసాద్, బొర్రా నాగరాజు, తెలుగు యువత నియోజకవర్గ నాయకుడు కొట్టగుళ్ళి సుబ్బారావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో మణి కుమారి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, టీడీపీ మహిళా నాయకురాలు బొర్రా విజయ రాణి, వరలక్ష్మి, బోడేటి ఆనందరావు, జి.కె వీధి మండల మాజీ అధ్యక్షులు ముక్కలి మహేష్, అధిక సంఖ్యలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

5లక్షల సభ్యత్వాలు లక్ష్యం

విశాలాంధ్ర - పాయకరావుపేట : ప్రస్తుతం ఉన్న 10వేల సభ్యత్వాలను 5లక్షల సభ్యత్వాలకు పెంచేందుకు కృషి చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ అమరావతి హెచ్195 రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రంగబాబు తెలిపారు. అసోసియేషన్ సమావేశం పాయకరావుపేటలో జరిగింది. ఈసందర్భంగా రంగబాబు స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ వృత్తిలో ఆధునిక టెక్నాలజీ పెంపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 5న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈలోగా మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో అసోసియేషన్ పదవులు నియామకాలు జరగాలని తెలిపారు. ఈసందర్భంగా రంగబాబును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపాటి శరత్ సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెదపూడి నరసింహమూర్తి, గుగ్గలవు శ్రీనివాసరావు, సున్నం మల్లిఖార్జునరావు, కొప్పోజు శ్రీను, ఒప్పోలు సూరిబాబు, దవళేశ్వరపు సత్యనారాయణ, పెసరగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలంటూ ప్రార్థనలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తక్షణమే విడుదల చేయాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని పట్టణంలోని ఇందిరాకాలనీ చర్చిలో నాయకులు ప్రార్థనలు చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని రాజవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీవిశ్వనాద్, పల్లా విలియం కేరి, కశింకోట సత్తిబాబు, లెక్కల గోవిందునాయుడు, పెదిరెడ్డి నాగ వెంకట రమణ, మలిపెద్ది వెంకటరమణ, బత్తిన అచ్చిరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, కట్టా శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను, పిన్నింటి సూరిబాబు, ఏడిద సురేష్, ఎలిమి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలు రాకపోవడంతో వాయిదా పడిన మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల సర్వసభ సమావేశానికి కీలకమైన ఎంపీటీసీలు సమావేశానికి రాకపోవడంతో సర్వసభ సమావేశం వాయిదా వేయాల్సి వచ్చింది. స్థానిక సంస్థల్లోని గ్రామపంచాయతీకి సర్పంచ్ ఎంత ముఖ్యమో మండల ప్రజా పరిషత్ కు సమావేశానికి ఎంపీపీ అంత ముఖ్యం వారం రోజుల క్రితం సర్వసభ సమావేశానికి ఎంపీపీ కోన లోవ లక్ష్మి అధ్యక్షతన సర్వసభ సమావేశం జరుగుతాదని ఎంపీటీసీలకు మండల అధికారులకు సర్పంచులకు లేఖలు పంపడం జరిగింది. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ముందుగా ఇచ్చిన షెడ్యూలు ప్రకారం ఎంపీడీవో రామచంద్రమూర్తి సమావేశం మందిరానికి వెళ్లడం జరిగింది. అయితే సమయం గడిచిన ఎంపీపీ గాని ఎంపీటీసీలు హాజరు కాలేదు సర్పంచులు కొంతమంది అధికారులు సమావేశం మందిరంలోకి వచ్చి ఉన్నారు. సభ నిర్వహించే ఎంపీపీ తో పాటు ఎంపీటీసీలు రాకపోవడంతో ఎంపీడీవో 12 గంటలకు మాట్లాడుతూ సరిపడా సభ్యులు రాకపోవడం వల్ల సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో సైతారు పేట సర్పంచ్ రావి రమణబాబు మాట్లాడుతూ.. సమస్యలు చెప్పుకోవడానికి సభకు వస్తే ఎవరూ రాకపోతే ఎలాగని అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్ సభ్యుల ప్రకారం సమావేశం నిర్వహించాలంటే ఏడుగురు ఉండాలి అయితే అప్పటికే వైస్ ఎంపీపీ అప్పన్న తో పాటు మరో ముగ్గురు ఎంపీటీసీలు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎంపీపీ ఛాంబర్ లో ఉండిపోవడం జరిగింది. వారితోపాటు జెడ్ పిటిసి కాకర దేవి కూడా ఉండిపోవడం కొసమెరుపు. రెండవ శనివారం కావడంతో మండల స్థాయి అధికారులు కూడా కొంతమంది రావడం మిగతావారు గైర్హాజరు అవడం దృశ్యం కనిపించింది.

ధమ్మ చక్ర మహోత్సవంలో బెహర

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91 వ వార్డు లక్ష్మీ నగర్ లో జై భీమ్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో 67వ ధమ్మ చక్ర మహోత్సవం సందర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గుని శెట్టి శ్రీనివాసరావు 92 వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, కంపర కోటేశ్వరరావు, కే. సూర్యనారాయణ, బండి దుర్గేష్, తెలుకుల రమేష్, ఉమామహేశ్వరరావు, హరి, వెంకట్, రావాడ శ్రీను, రాజు, సత్యకళ, సూర్య కుమారి, శ్రీలక్ష్మి, పి. శ్రీను, అనురాధ, నూకరత్నం, విజయలక్ష్మి, ఆర్పీలు, కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్రిసెట్‌లో సత్తాచాటిన చింతపల్లి విద్యార్థులు

రాష్ట్ర స్థాయిలో 2, 3, 5 ర్యాంకులు

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అగ్రిసెట్-2023 ఆర్గానిక్ విభాగంలో సత్తా చాటారు. రాష్ట్రస్థాయిలో రెండు, మూడు, ఐదు వంటి ఉత్తమ ర్యాంకులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సురేశ్ కుమార్ తెలిపారు. ఏజీ బీఎస్సీలో ప్రవేశాల కోసం ఆచార్య ఎన్జీరంగా విశ్వ విద్యాలయం ఇటీవల నిర్వహించిన అగ్రిసెట్ ఫలితాలను విడుదల చేశారు. చింతపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ ఏడాది డిప్లొమా పూర్తి చేసిన ఎం. లహరి ద్వితీయ, సీహెచ్.కార్తికేయ తృతీయ, జి.బిందుశ్రీ ఐదో ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా వీరిని ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రి న్సిపాల్ జోగారావు, ఏఎస్ఏ డాక్టర్ కదిరి మోహన్, శాస్త్ర వేత్తలు అభినందించారు.

దేవి నవరాత్రి వేడుకల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ బొంకుల దిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవ రాత్రి వేడుకలకు సంబంధించి గోడ పత్రికను శనివారం వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ నెల 15న విగ్రహ ప్రతిష్ట చేసి ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించ నున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 21న అన్న సమారాధన, 22 న మెగా డ్యాన్స్ హంగామా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, పరవాడ, వెన్నెలపాలెం సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, సర్పంచ్ వెన్నెల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, నాయకులు వెన్నెల సన్యాసిరావు, బండారు రామారావు, రెడ్డి శ్రీనువాసరావు, పైల హరీష్, కంచిపాటి భాస్కర్, బొంకుల దిబ్బ యూత్ ప్రతినిధులు పైల పైడినాయుడు, చీపురుపల్లి శ్రీనువాసరావు, పైల ప్రసాద్, గండి మహేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో గోకివాడ పంచాయతీ పరిధి మూలకొత్తూరు గ్రామ దేవత మరిడిమాంబ అమ్మవారి పండుగ సందర్బంగా సర్పంచ్ నీరుకొండ శారద వెంకట సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నాడు ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లాస్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో జిల్లాలలో వివిధ గ్రామాల నుంచి పలు టీమ్ లు పాల్గొనగా మొదటి బహుమతి కొండకర్ల టీమ్ గెలుచుకోగా, ద్వితీయ బహుమతి ఎం. జగన్నాధపురం టీమ్, తృతీయ బహుమతి నరసింగబిల్లి టీం,నాల్గవ బహుమతి మూలకొత్తూరు డేంజర్ బాయ్స్ టీమ్,ఐదవ బహుమతి మూలకొత్తూరు బి టీమ్ లు గెలుచుకున్నారు.ఈ గెలుపొందిన విజేతలకు తన తండ్రి మొల్లి సంజీవ్ జ్ఞాపకార్థం బహుమతులను మొల్లి శ్రీరామ్ అందజేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వీరందరికీ సర్పంచ్ నీరుకొండ శారద వెంకట సూర్యనారాయణ చేతుల మీదగా బహుమతులు అందజేశారు.

చౌదరి అప్పారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ : ప్రముఖ రంగస్థల నటుడు, హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు జన్మదిన వేడుకలు మాధవదారలోని ఆయన ఇంటి వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్ఆర్ గ్రాండ్ అధినేత, మాధవధార జీవీఎంసీ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ సనపల బంగారు రాజు కేక్ కట్ చేసి ఘనంగా చౌదరి అప్పారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సనపల మాధవరావు, వెంకటరావు, రమణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

ఫోల్డబుల్ ఫోన్లను అందుబాటులోకి తీసుకువచ్చిన ఒప్పో

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలో ఫైండ్ ఎన్ త్రీ ఫ్లిప్ విడుదలతో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు కొత్త ప్రమాణాన్ని ఒప్పో నెలకొల్పిందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఒప్పో ఫైండ్ ఎన్3 ఫ్లిప్ 40ప్లస్ థర్డ్-పార్టీ యాప్‌లకు మద్దతుతో, నిలువు కవర్ స్క్రీన్‌ను కలిగి ఉంది. ఫ్లిప్‌లో మొదటి ట్రిపుల్ కెమెరా సెటప్, పరిశ్రమలో అగ్రగామి బ్యాటరీ మరియు ఛార్జింగ్ వేగం కలిగి వుందన్నారు. ఫైండ్ ఎన్3 ఫ్లిప్ టీయూవీ రైన్‌ల్యాండ్ ద్వారా 6,00,000 ఫోల్డ్‌లు అన్‌ఫోల్డ్‌ను ధ్రువీకరిస్తుంది- ఇది ఏ ఫ్లిప్ స్మార్ట్‌ఫోన్‌లోనైనా అత్యధికం అన్నారు. ఇది రెండు రంగులలో క్రీమ్ గోల్డ్ మరియు స్లీక్ బ్లాక్. లభిస్తుందన్నారు. ఈ ఫోన్ విడుదల సందర్భంగా వివిధ రాయితీలతో తక్కువ ధరకే అందిస్తామని చెప్పారు.

పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానంతో విస్తృత అవకాశాలు

గీతం వర్సిటీ వర్క్ షాప్‌లో నిపుణుల వెల్లడి

విశాలాంధ్ర - మధురవాద : వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వరకు ప్రతి రంగంలోనూ పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత పెరుగుతోందని ఈ నేపథ్యంలో రానున్న సంవత్సరాలలో గ్రీన్ జాబ్స్ మరియు హరిత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం. తేది. 14. 10. 2023న జరుగిన వర్క్ షాప్ లో నిపుణులు అభిప్రాయాలు వెల్లడించారు. వర్క్ షాప్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్. కృష్ణ మాట్లాడుతూ పెరుగుతున్న పర్యావరణ సమస్యల కారణంగా పరిశ్రమలు, ఔషధ రంగం, వ్యవసాయ రంగం హరిత సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఈ మార్పు భవిష్యత్తులో పర్యావరణ నిపుణులకు విస్తృత ఉపాధి మార్గాలతో పాటు స్వయంగా పరిశ్రమల స్థాపించే అవకాశాలను కల్పిస్తోందని అభిప్రాయపడ్డారు. గీతం పర్యావరణ శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ టెక్నాలజీ స్టార్టప్ లు, ప్రత్యామ్నాయ ఇందన వనరులు, సర్క్యులర్ ఎకానమీ, సహజ వనరుల నిర్వహణ వంటివి నూతన ఉపాది అవకాశాలను కల్పిస్తు న్నాయన్నారు. పట్టణ వ్యవసాయం, మిద్దె పంటలు కొత్త తరం వ్యవసాయ నిపుణులను ఆర్థికంగా ఆకర్షిస్తున్నాయని తెలిపారు. పర్యావరణ శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సురేష్ కుమార్ వాయు కాలుష్యం పెరగడానికి గల కారణాలను విశ్లేషిస్తూ ఆకర్షణీయ నగరాలలో కాలుష్య స్థాయి ని నిరంతరం పర్యవేక్షించడానికి తగినంతమంది నిపుణుల అవసరం ఉందన్నారు. దేశంలో నీటి కాలుష్య తీవ్రతపై ప్రసంగించిన పర్యావరణ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమ్.కిరణ్మయి రెడ్డి 21 శాతం వ్యాధులకు నీటి నాణ్యతాలోపాలే కారణమన్నారు. ఏటా 4 లక్షల మంది బాలలు డయేరియా వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. మైక్రోబియల్ విశ్లేషణ ద్వారా నీటి నాణ్యతా ప్రమాణాలను ఏ విధంగా తెలుసుకోవచ్చునో వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి,రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ అనీమా సునీల్ దధిచి, పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ సరిత, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్.వి.డి.ఎన్.కుమార్ అబ్బరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఏపి మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ లో జీవీఎంసీ నేతలు

ప్రధాన కార్యదర్శిగా అప్పలరాజు, కోశాధికారగా మువ్వల రవి ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ లో జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు ప్రధాన భూమిక పోషించారు. విజయవాడ ఏపీ జేఏసీ అమరావతి రెవెన్యూ భవనంలో శనివారం రాష్ట్రంలో ఉన్న 17 మునిసిపల్ కార్పొరేషన్లలో పనిచేయుచున్న ఉద్యోగులు యొక్క అపరిష్కృత సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్రం లో గల అన్ని మునిసిపల్ కార్పొరేషన్ ల ఉద్యోగుల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశమునకు ఏ.పి. జె.ఏ.సి. అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన అన్ని అంశాలు పై సమగ్రంగా చర్చలు జరిపినట్లు జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ జనరల్ వివి వామన రావు తెలిపారు. రాష్ట్ర మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సమస్యలపై భవిషత్ కార్యాచరణ నిమిత్తం హాజరైన అన్ని మునిసిపల్ కార్పొరేషన్ ల ఉద్యోగుల ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు హాజరైన సభ్యుల ఏకగ్రీవ ఆమోదముతో ఈ క్రింది అడ్ హాక్ కమిటీ ని నియమించారు. ఇందులో జీవీఎంసీ నుంచి సూపరిండెంట్ అక్రబోయిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శిగా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మువ్వల రవి ట్రెజరర్ గా, ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తా

కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు

విశాలాంధ్ర - చింతపల్లి : కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి పాడేరు నియోజక వర్గంలో పార్టీ జెండా రెపరెప లాడించెందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షునిగా మరోమారు నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి వంతల సుబ్బారావు అన్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి రాకేష్ రెడ్డి ల ఆశీస్సులతో మరోమారు అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించి నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన జిల్లా భాద్యతలను సక్రమంగా, శక్తి వంచన లేకుండా నిర్వర్తించి అందరినీ కలుపుకుని పోతూ పాడేరు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా వేగి వెంకటేశ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా విశాఖ కు చెందిన వేగి వెంకటేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ తరఫున ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులిచ్చారు. 8మందికి ఆ అవకాశం రాగా, అందులో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని విశాఖ నుంచి వెంకటేశ్‌కూ అవకాశం దక్కింది. వెంకటేశ్ 2008 నుంచి రాహుల్ గాంధీ వెంటే నడిచారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 22రాష్ట్రాలకు ఇన్‌చార్జిగా పని చేశారు. వెంకటేశ్ తండ్రి వేగి బాబూరావు కూడా గతంలో విశాఖ సిటీ కాంగ్రెస్‌లో పని చేశారు. వెంకటేశ్‌కు ఈ పదవి లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులతో పాటు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీ బలోపేతానికి తాను మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా వెంకటేశ్ హామీ ఇచ్చారు.

సీఎం పర్యటనకు చకా చకా ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్, జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - రాంబిల్లి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 16న నియోజకవర్గం అచ్యుతాపురం ఏపీ సెజ్ లో గల లారస్ 2 నూతన బ్లాక్‌ని ప్రారంభించడానికి రానున్నారు.ఈ సందర్భంగా సోమవారంనాడు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాద్, జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవి,జిల్లా ఎస్పీ కె.మురళీకృష్ణ, నియోజకవర్గం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, రాష్ట్ర గవర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్,వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ లు శుక్రవారం నాడు పరిశీలించారు. అనంతరం సీఎం హెలికాప్టర్ ల్యాండయ్యే హెలిప్యాడ్ ప్రదేశం నుంచి కంపెని వరకు చేస్తున్న ఏర్పాట్లపై అధికారులతో చర్చించి తగు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, యలమంచిలి నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు రొంగలి జగన్నాథం,మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం తామరం గ్రామంలో వేంచేసిన శ్రీ దుర్గా దేవి ఆలయంలో 15వ తేదీ నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గంగిరెడ్ల నాయుడు తెలియజేశారు. అత్యంత మహిమగల దుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు మాకవరపాలెం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలి వస్తారని అన్నారు. శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి సామూహికంగా కుంకుమ పూజలు లలిత సహస్ర కుంకుమ అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. అంతేకాకుండా విజయదశమి సందర్భంగా 17వ తేదీ మంగళవారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు స్థానిక జెడ్ పి హెచ్ స్కూల్ నందు జరుపబడును పోటీల్లో గెలిచిన వారికి వరుసుగా 6000 5000 4000 బహుమతి ఇవ్వబడును 18వ తేదీ ఉత్తరాంధ్ర స్థాయి కబడ్డీ (బాయ్స్) పోటీలు జరుపబడును గెలిచిన వారికి వరుసగా 16,000 13000 10000 7000 బహుమతులు ఇవ్వబడతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు గంగిరెడ్ల నాయుడు తెలిపారు.

కాఫీ సాగు రైతులకు అన్ని విధాల ప్రోత్సాహం

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : కాఫీ రైతులను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నామని డిల్లీ నుంచి విచ్చేసిన ఇన్వెస్ట్ ఇండియా బృంద సభ్యులైన సౌమ్య, ఆకాశలకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చెప్పారు. ఒక జిల్లా ఒక పంట (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్) అనే అంశంపై అధ్యయనం చేయడానికి డిల్లీ నుండి వచ్చిన ఇన్వెస్ట్ ఇండియా బృందం సభ్యులతో శనివారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మిగిలిన ప్రాంతాల కన్నా ఇక్కడి పరిస్థితులు విభిన్నమని, ఇక్కడి గిరిజనులు కాఫీ పంటను సాంప్రదాయ పద్ధతిలో పండిస్తారని, పాడేరు డివిజన్లో గల 11 మండలాల పరిధిలో సుమారు 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు వలన 2.46 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని వివరించారు. అరకు కాఫీ బ్రాండ్ పేరుతో కాఫీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ కాఫీ సాగు ఎలా మొదలైంది, ఎలాంటి ప్రోత్సాహం అందిస్తున్నది, గిరిజనులకు అందుతున్న ప్రయోజనాలు, వారికి అందిస్తున్న యంత్రాలు, వారికి కల్పిస్తున్న మార్కెట్ సౌకర్యాలు గూర్చి కూలంకషంగా పవర్ పాయింట్ ప్లజంట్ ద్వారా వివరించారు. అదేవిధంగా ఇటీవల బెంగళూరు లో జరిగిన అంతర్జాతీయ కాఫీ కాన్ఫరెన్స్‌లో అరకు కాఫీకి అవార్డు వచ్చిందని తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి జిసిసి, ఐటీడీఏ ఉత్పత్తుల గిఫ్ట్ హేంపర్ ను అందించారు.ఈ సందర్భంగా బృంద సభ్యులు సౌమ్య, ఆకాశ మాట్లాడుతూ ఒన్ డిస్ట్రిక్ట్ - ఒన్ ప్రొడక్ట్ అధ్యయనానికి దేశంలోని అన్ని జిల్లాలలో వివిధ బృందాలు పర్యటిస్తున్నాయని, తమ బృందం విశాఖపట్నం లో చేపల ఉత్పత్తి మీద, ఈ జిల్లా లో కాఫీ ఉత్పత్తి మీద అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కే శివ శ్రీనివాస్, ఐటీడీఏ పీవో వి అభిషేక్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర్, ఎం వెంకటేశ్వరరావు, కాఫీ బోర్డ్ డిడి రమేష్, జిసిడిఎం సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉషా చీరాల కు 'ఏక్ నారి' అవార్డు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీలోని జియో ఇంజినీరింగ్ విభాగంలో దశాబ్దానికి పైగా గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేసిన ఉష చీరాలకి ఏక్ నారీ అవార్డు లభించింది. ఆమె ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో అసోసియేట్ ఫెలో, ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ జియో సైన్సెస్, బుక్ పబ్లిషర్స్ ఇంటర్నేషనల్ లండన్, సైన్స్ పబ్లిషింగ్ గ్రూప్ న్యూయార్క్ మొదలైన వాటికి సమీక్షకురాలు. విద్యా రంగంలో ఆమె చేస్తున్న కృషికి అభినందిస్తూ ఢిల్లీ ఐటిసి వెల్కమ్ హెూటల్‌లో గ్లోబల్ ఎంపైర్ ఈవెంట్స్ విమెన్ లీడర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఉషా చీరాల ను అనేక జ్యూరీ ఇంటర్వ్యూల తర్వాత విద్యార్థుల అభివృద్ధికి విద్యా రంగంలో విద్యావేత్తగా సత్కరించారు. ఆమెకు పతకం, సర్టిఫికెట్, మెమెంటోతో సత్కరించారు. వివిధ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, వైద్యులు, ప్రిన్సిపల్స్, విద్యావేత్తలు, డైటీషియన్‌ల వ్యక్తులను సత్కరించడం ద్వారా గ్లోబల్ ఈవెంట్ జరిగింది. గతంలో స్టూడెంట్ డెవలప్‌మెంట్ కోసం ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు, సింగపూర్‌లో ఏషియన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.

సీఎం పర్యటన ఏర్పాటుపై విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16 న విశాఖ నగరానికి వివిధ కార్యక్రమాల ప్రారంభోత్స వాలకు వస్తున్నందున నగర పర్యటన ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా తగిన చర్యలను చేపట్టాలని నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులకు సూచించారు. శనివారం ఆమె ముఖ్యమంత్రి నగర పర్యటన కార్యక్రమాలలో భాగంగా ప్రారంభోత్సవం కానున్న ఇన్ఫోసిస్ కార్యాల యాన్ని జీవీఎంసీ కమిషనర్ సిఎమ్. సాయికాంత్ వర్మ తో కలసి సందర్శించి పరిశీలించారు. ఈ పరిశీలనలో మధురవాడ ఐటి సెజ్ హిల్ 3 నందు ఏర్పాటు చేసిన హెలిపాడ్ పరిసరాలను, ఆ సమీపంలోనే జీవీఎంసీ బీచ్ క్లీనింగ్ మిషన్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న ప్రదేశాన్ని,హిల్ 2 లో గల ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని మేయర్ పరిశీలించి, సంబంధిత ఏర్పాట్ల వివరాలపై మేయర్ జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ తో చర్చించారు . ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో రానున్న సందర్భంగా హిల్ 3 పై హెలిపాడ్ ను ఏర్పాటు చేసి పరిసరాలను శుభ్రపరచడం జరిగిందని, ఆ సమీపంలో జీవీఎంసీ కి సంబంధించిన 6 బీచ్ క్లీనింగ్ మిషన్లను ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తూ , ఆ మిషన్ల పనితీరును, శుభ్రం చేసే ప్రదేశాల వివరాలను ఎల్ఈడి స్క్రీన్ పై వీడియో రూపంలో ముఖ్యమంత్రి తిలకించుటకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుచున్నవని , హిల్ 3 నుండి హిల్ 2 పై ప్రారంభించు నున్న ఇన్ఫోసిస్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో పరిశుభ్రతతో అందంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టడమైనవని కమిషనర్ మేయర్ కు వివరించారు. అనంతరం ఇన్ఫోసిస్ కార్యాలయంలో సీఎం ప్రారంభోత్సవ ప్రదేశాన్ని, ప్రసంగించే స్టేజ్ లను, కార్యాలయ అంతర్భాగాలను కమిషనర్ మేయర్ కు చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు ,డాక్టర్ వి.సన్యాసిరావు, రెండవ జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, ప్రధాన వైద్యాధికారి బి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ సునీత, పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ శాంతిరాజు, ఎ.ఎం .ఓ .హెచ్ డాక్టర్ కిషోర్, వైసిపి నాయకులు గొలగాని శ్రీనివాస్ , ఇన్ఫోసిస్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ హెడ్ అముల్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఉత్తమ రాజభాష కీర్తి పురస్కారం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : పుణెలో జరిగిన 3వ అఖిల భారత రాజభాషా సమ్మేళనం మరియు జాతీయ హిందీ దినోత్సవ వేడుకల్లో రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా చేతుల మీదుగా ఈ విశిష్ట అవార్డు సిఎండి అతుల్ భట్ అందుకున్నారు. మహారాష్ట్రలోని పూణేలో జాతీయ హిందీ దినోత్సవం (సెప్టెంబర్ 14) వేడుకల సందర్భంగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు మరోసారి దేశపు ఉత్తమ రాజభాషా కీర్తి పురస్కారాన్ని భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ అధికార భాషా విభాగం ఆదర్వాన ప్రాంతంలో వరుసగా ఆరవసారి జాతీయ స్థాయిలో రాజభాషా కీర్తి పురస్కారం యొక్క మొదటి బహుమతిని తీపుకొని అనంతరం ఉక్కు సిఎండి తుల్ భట్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం గర్వకారణం ఉందిని అన్నారు. సి-ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, అస్సాం జమ్మూ మరియు కాశ్మీర్ వంటి హిందీ మాట్లాడని రాష్ట్రాలను తోపాటుగా సమానంగా ఉన్నాంఅని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజ్యసభ డిప్యూటీ స్పీకర్, శ్రీ హరివంశ్ జీ, అధికార భాషపై పార్లమెంటు కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ భర్తృహరి మహతాబ్, శ్రీ భారతీ పవార్ జీ, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి, భారతీ పవార్, కేంద్ర సహాయ మన్త్రి శ్రీ భానుప్రతాప్ వర్మ, గణనీయమైన విజయాన్ని సాధించినందుకు సిబ్బందిని అభినందించారు. జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా, విశాఖపట్నంలో గాంధీ అధికార భాషా శాఖతో సహా విశాఖ ఉక్కు కర్మాగారం యొక్క అన్ని విభాగాలను అభినందించారు. హిందీని మరింత ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. సెప్టెంబర్ నెలను హిందీ నెలగా జరుపుకుంటున్నారు. ఉద్యోగుల కోసం డిబేట్ అంతాక్షరి పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు హిందీ నాటక పోటీలు, పద్య పఠనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నాటిక పోటీలో 8 జట్లు, పద్య పఠనంలో 64 మంది పిల్లలు, వ్యాసరచన పోటీలో 51 మంది పాల్గొన్నారు. ఈ క్రమంలో వివిధ విభాగలను అదికార్లు పాల్గోన్నారు.

చంద్రబాబుకి మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర - ఎటపాక : చంద్రబాబు కి మెరుగైన వైద్యం నిర్వహించి ,హౌస్ అరెస్టులో ఉంచి రిమాండ్ గా పరిగణించాలని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గం పోలవరం విలీన మండలయిన యటపాక మండలం లోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం లో వల్లభనేని చందు మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం ప్రమాదకరంగా ఉందని, జగన్మోహన్ రెడ్డి సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి బాబు ఆరోగ్యం గురించి హేళనగా మాట్లాడడం వారి సంస్కార హీనతను తెలియజేస్తుందన్నారు. సజ్జల కనుసైగతో పనిచేస్తున్న పోలీస్ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని చంద్రబాబుని ప్రజలకు దూరం చేయాలని కుట్ర చేస్తోందన్నారు. సుప్రీంకోర్టులో కేసు జరుగు తున్నందున చంద్రబాబు ఆరోగ్య కారణాల రీత్యా తక్షణమే ఆయనను మల్టీ స్పెషలిటీ హాస్పిటల్లో వైద్య పరీక్షలు నిర్వహించి ,హౌస్ రిమాండ్ కు అనుమతి ఇవ్వాల్సిందిగా సుప్రీం కోర్టును కోరుతున్నామని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కలుగజేసుకొని ఆయనకు కేంద్ర ప్రభుత్వ భద్రతా వలయం జెడ్ క్యాటగిరి లో హౌస్ రిమాండ్ కు అనుమతించాలని డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ క్లస్టర్ ఇంఛార్జి మాచినేని రాజేష్ తెలుగు యువత నియోజక వర్గ ఉపాధ్యక్షులు విజ్జగిరి రవితేజ పాల్గొన్నారు.

ప్రభుత్వ కక్ష సాధింపులతో చంద్రబాబుకి అనారోగ్యం

విశాలాంధ్ర - వి.మాడుగుల : ప్రభుత్వ కక్షసాధింపులకు తోడు, జైలు అధికారులు చంద్రబాబుకి కనీస సౌకర్యాలు కూడా కల్పించనందునే ఆయన ఆరోగ్యం ప్రమాద కరంగా మారిందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ 73 ఏళ్లున్న వ్యక్తి, ఆయన చుట్టూ అపరిశుభ్ర వాతావరణం కల్పించి, ప్రభుత్వమే కావాలని ఆయన్ని ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యుల్ని జైల్లోకి అనుమతించి, వారితో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలానే చంద్రబాబు గారిని వెంటనే కేంద్ర ప్రభుత్వ వైద్య సంస్థకు తరలించి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని కోరారు. వైద్యసేవలు పొందడం చంద్రబాబు హక్కని జైలు నిబంధనలే చెబుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి వ్యవహరించాలన్నారు. క్షీణించిన చంద్రబాబు ఆరోగ్యంపై వెంటనే రాష్ట్ర గవర్నర్ స్పందించాలని, రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఆరోగ్యంగా ఉండటం, క్షేమంగా బయటకు రావడమే ముఖ్యమన్నారు. ఈ ప్రభుత్వం చంద్రబాబు విషయంలో ఎంత మూర్ఖంగా వ్యవహరిస్తే, అంతగా నష్టపోతుందన్నారు.

జెండాకొండలో పర్యాటకుల సందడి

విశాలాంధ్ర - హుకుంపేట : ఉత్తరాంధ్రలో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపు పొంది అభివృద్ధి చెందుతున్న సీతమ్మ పర్వతం (జెం డాకొండ)లో శనివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. శుక్రవారం రాత్రి ఆ ప్రాంతాల్లో బస చేసి శనివా రం ఉదయం ఈ అందాలను తిలకి స్తుంటారు. ఈ ప్రాంతాంలో రోడ్డు సౌకర్యం కల్పించి టూరిస్టులు బస చేయుటకు మౌళిక సదుపాయాలు అధికారులు కల్పిస్తే దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చి ప్రకృతి అందాలను చూసి ఆస్వాదిస్తారని స్థానికులు కోరుతున్నారు. కొంత మంది. పర్యాటకులు కొండలో గుడా రాలు ఏర్పాటు చేసుకుని అక్కడే బస చేస్తున్నారు. మరి కొంతమంది పర్యాటకులు ఓలుబెడ్డ గ్రామంలో బసచేసి శనివారం వేకువజామునే కాలినడకన కొండలో చేరుకుని అక్కడ సుందర దృశ్యాలను ఆశక్తిగాతిల కిస్తున్నారు. కొండలో మంచు అందాలు, అందమైన మేఘాలు, సూర్యోద యం ప్రకృతి అందాలు, దింసారాళ్ళు, తేనేపట్టు గృహాలు, సీతమ్మ కొండ స్టావ్ యుపాయింట్ చూడడానికి చిన్న పిల్లలు సైతం కేరింతలు కొడుతూ సందడి చేస్తున్నారు. టూరిస్టులకు గైడ్గా వెళ్లిన ఓల్ బేడ్డ గ్రామస్తులు. చందు, నిఖిల్ ,చెర్రీ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్య ఆంధ్ర ప్రదేశే వైకాపా లక్ష్యం : ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర - చింతపల్లి : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగానే వైకాపా ప్రభుత్వం ఆలోచన చేసి నేడు ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తోందని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. శనివారం ఆమెను కలిసిన విశాలాంధ్ర ప్రతినిథితో ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం జనం మెచ్చిన ప్రభుత్వం అన్నారు. ఆరోగ్య శ్రీ, 108, 104 వంటి ఎన్నో ఆరోగ్య పథకాలను ప్రవేశ పెట్టి వై ఎస్ రాజశేఖర రెడ్డి ప్రజలలో దేవుడయ్యాడన్నారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని పుణికిపు చ్చుకున్న వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జనం మెచ్చిన నేతగా ఎదిగి చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి అణునిత్యం ప్రజల సం "క్షేమం" కోసం పరితపిస్తున్నాడన్నారు. ఆరోగ్యం ఉంటే అన్నీ ఉన్నట్టే అని భావించిన తండ్రి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ఆలోచన లకు అనుగుణంగానే ఆలోచన చేస్తూ నిరుపేద కుటుంబాలకు సైతం మెరుగైన వైద్యం అందాలనే సదుద్దేశంతో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీలో ప్రతిష్టాత్మకంగా అమలు పరచడం జరుగుతుందన్నారు. ఇటువంటి గృహత్తర పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజామున కొండపై వున్న స్వామి నిజరూపానికి ఆలయ అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు పంచామృతాభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేశారు. కొండ దిగువున గల ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి, ఉభయ దేవేరులతో కూడిన స్వామి వారికి, ఉపాలయాలలోనూ ప్రధానా ర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటి శేషాచార్యుల , భాగవతం గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

విశాఖ నుంచి పాలనతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం

విశాలాంధ్ర - పెందుర్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ నుంచి పరిపాలన సాగిస్తేనే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందు తాయని జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోనెల యోసేభూ జోసెఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. పెందుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన జోసెఫ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల కోసం, ఈ ప్రాంతాల అభివృద్ధికి కోసం గతంలో ఏ ముఖ్య మంత్రి తగిన శ్రద్ధ చూపించలేదన్నారు. ముఖ్యమంత్రి విశాఖపట్నం నుంచి పరిపాలన మొదలు పెట్టడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పునాది పడినట్టే అని పేర్కొన్నారు. దళిత నాయకులు దుంబారి రామారావు, మువ్వల వెంకటరమణ, శ్రీనివాసరావు, అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా శౌర్య జాగరణ యాత్ర

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలో కేంద్రంలో శౌర్యజాగ రణ యాత్రను శని వారం నిర్వహిం చారు. స్థానిక మోదకొండమ్మ ఆల యం వద్ద నుంచి అయోధ్య నుంచి వచ్చిన హనుమంతుడి రథంతో మండల కేంద్రంలో వారపు సంతలో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, భక్తులు కలిగి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందు పరిష త్ మండల అధ్యక్షుడు రామ్మూర్తి మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం, విశ్వహిందు పరిషత్ ఏర్పాటు చేసి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. ఈ రథయాత్ర నిర్వహించామని తెలి పారు. మన్యంలో పలు మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి రాముడి పై హిందు ధర్మం ప్రజల్లో పెంచుకుం టూ పోతున్నామని.. తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాంతమ్మ, సింహాచలం, లక్ష్మినా రాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

విశాలాంధ్ర - పద్మనాభం : జాతీయ టిడిపి అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు కండిస్తూ మరియు చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో కడిగిన ముత్యంలా బయటికి రావాలని రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధ్య క్షులు ప్రణవ్ గోపాల్ ఆదేశాలు మేరకు మరియు భీమిలి నియోజవర్గ టిడిపి ఇంఛార్జి కోరాడ రాజాబాబు మరియు విశాఖ జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు రతన్ కాంత్ ఆదేశాలు మేరకు భీమిలి నియోజవర్గం టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు అధ్వర్యంలో పద్మనాభం గ్రామం లో ఉన్నటువంటి శ్రీ కుంతీ మాధవ స్వామి వారికి తులసి మాలలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భీమిలి నియోజవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ ఉప అధ్యక్షులు బసన అప్పలరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ కంటుబోతు సుందర్ సింగ్, మండల ఐటిడిపి అధ్యక్షులు సంగు శ్రీను, రాష్ట్ర నాగవంశ సాధికారిత కమిటీ సభ్యులు డోకర అప్పలనారయణ, మరియు జనసేన నాయుకులు కంటుబోతు రఘు తదితరులు పాల్గొన్నారు.

కిండర్ షాకో-బాన్స్ క్రిస్పీ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ : చాక్లెట్ మరియు తీపి ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోని ప్రముఖ తయారీదారులలో ఒకటైన ఫెర్రెరో గ్రూప్‌లో భాగమైన ఫెర్రెరో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 'కిండర్ షోకో-బాన్స్ క్రిస్పీ'ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ఆఫర్‌తో, ఫెర్రెరో ఇండియా స్వీట్-ప్యాకేజ్డ్ ఫుడ్స్ కేటగిరీలోకి ప్రవేశించింది. కిండర్ తన బ్రాండ్ ఉత్పత్తుల శ్రేణిలో- కిండర్ షాకో-బాన్స్ క్రిస్పీని ఒక వినూత్నమైన జోడింపుగా, సంతోషం మరియు భాగస్వామ్య క్షణాలలో కుటుంబాలను ఒకచోట చేర్చేందుకు రూపొందించబడిన ఒక ఆహ్లాదకరమైన చాక్లెట్ ట్రీట్.కిండర్ షాకో-బాన్స్ క్రిస్పీ, ఒక క్రిస్పీ పొర లోపల ఒక రుచికరమైన మిల్క్ మరియు కోకో క్రీమ్‌ల ప్రత్యేకమైన కలయిక. ఇది కోకో స్ప్రింక్ల్స్‌తో అగ్రస్థానంలో ఉంటుంది. తద్వారా వివిధ రకాల రుచి మరియు ఆకృతి ప్రాధాన్యతలను అందిస్తుంది.కిండర్ షాకో-బాన్స్ క్రిస్పీ, ఆహ్లాదకరమైన బైట్-సైజ్ పరిమాణంలో లభించే మిఠాయి కాగా 'షేరబుల్ ప్యాక్స్'లో అందుబాటులోకి వచ్చింది.

జగనన్న ఆరోగ్య సురక్ష ను జయప్రదం చేయండి

కొత్తపాలెం సర్పంచ్ సోమరత్నం

విశాలాంధ్ర - చింతపల్లి : ఈనెల 16, 17 తేదీలలో కొత్తపాలెం పంచాయతీ లో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియో గించుకొని జయప్రదం చేయాలని ఆ పంచాయతీ సర్పంచ్ వనగల సోమరత్నం అన్నారు. ఈనెల 16న కొత్తపాలెం-2 లో 17న కొత్తపాలెం-1 లో ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందని, పంచాయతీకి సంబంధించి అన్ని రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులతో పాటు గర్భిణీలు, బాలింతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

రాచపల్లిలో పైపులైనులకు మరమ్మతులు చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర - మకవరపాలెం : మండలం రాచపల్లిలో త్రాగునీటి పైపులైన్లకు ఎట్టకేలకు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. రాచపల్లి సర్పంచ్ రుత్తల సీతారాముడు తో పాటు స్థానికులు పైపులైన్ల విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు మంచినీటి పైపులు ఎత్తు ప్రదేశంలో వేయడం వలన సుమారు 200 కుటుంబాలకు కుళాయల నుండి త్రాగునీరు అందడం లేదు ఈ విషయాన్ని స్థానికంగా జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి స్థానికులు వివరించి చెప్పడంతో వెంటనే ఆయన స్పందించి పైపులైను పనులు వెంటనే చేపట్టవలసిందిగా ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయి.

ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి తమ జిరాయితీ భూములు ఇచ్చేది లేదు

విశాలాంధ్ర - అనంతగిరి : ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి తమ జిరాయితీ భూములు ఇచ్చేది లేదని ఉపాధి అవకాశాలతో పాటు ప్రధాన రహదారికి ఆనుకొని ఎక్కడైనా తమకు భూములు కల్పించినప్పుడే అంగీకరిస్తామని లేకుంటే ఇచ్చేది లేదని పాతకోట రైతులు చిటం.సింహాద్రి.నందుల. దొన్ను.చిటం .బీమన్న.చిటం. గాసి పాంగి.గాసిలు స్పష్టం చేశారు శనివారం గ్రామంలో ఢిల్లీకి చెందిన ఏకలవ్య పాఠశాల సైట్ ఇంజినీరింగ్ విశ్వనాద్ తో పాటు స్థానిక జెడ్పిటిసి దీసరి. గంగరాజు సందర్శించారు అనంతరం రైతులతో కలిసి ఏకలవ్య పాఠశాల ఏర్పాటు విషయంపై రైతులతో అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతులు వారితో మాట్లాడుతూ భూములు కోల్పోయిన తమకు భూములు కేటిస్తామని అలాగే పాఠశాలలోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని 2021 సంవత్సరంలో స్థానిక రెవిన్యూ జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత ఏకలవ్య పాఠశాల యాజమాన్యం తమకు నమ్మ బలిసిందని అప్పటినుండి నేటికి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ భూములు లేవు ఉపాధి లేదు తమ సాగు భూములు ప్రభుత్వం ఆధీనంలో తీసుకుందని కాబట్టి తమ భూములు తమకే తిరిగి ఇవ్వాలని లేకుంటే తాము కోరుకున్న చోట భూములు కేటాయించి ఉపాధి అవకాశాలు కల్పించి నప్పుడే భూములు ఇవ్వడానికి అంగీకరిస్తామని రైతులు స్పష్టం చేశారు లేకుంటే ఎట్టి పరిస్థితిలో ఇచ్చేది లేదని అన్నారు. జెడ్పిటిసి రంగరాజు మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాగులో ఉన్న 18 ఎకరాల జిరాయికి భూములను దానం చేసినప్పటికీ ప్రభుత్వం ఆ రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాల్సినప్పటికీ నేటికీ రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ భూమికి భూమి కేటాయించి కుటుంబానికి ఉపాధి అవకాశాలు చూపించవలసి ఉన్నప్పటికీ ఆ దిశలో ప్రభుత్వం సర్యాయలు ఏర్పాటుకపోవడం నిద్దరమని ఇది ఇలా ఉన్నప్పటికీ మండల కేంద్రం లేదా నాన్ షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్న పంచాయితీల్లో గల డిఫారం భూముల్లోనైనా భూములు కోల్పోయిన రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని జడ్పిటిసి అన్నారు.

అక్రమ నిర్బంధంతో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు

పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజదీశ్వరరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపట్టిన దగ్గర నుండి ఆంధ్రప్రదేశ్ పై వివక్ష చంద్రబాబుపై కక్ష ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను కార్యాలయాలపై దాడులతో పరిపాలన చేస్తూ.. రాక్షసానందం పొందుచున్న జగన్ రెడ్డని, నాగజగదీష్ అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ఒక నియంత ముఖ్య మంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల దౌర్భాగ్యం అని 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి 35 రోజులుగా జైలులో నిర్బంధించి,కలుషిత, వాతావరణం కల్పించి, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ ఆయన అనారోగ్యానికి మూలకారకుడు ఈ ముఖ్యమంత్రే కారణం,అని జగదీష్ అన్నారు. ప్రముఖ వైద్యులతో వైద్యం చేయించి ఆయన ఆరోగ్యం ఎలా ఉందని ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రికి ఉందా లేదా అని నాగ జగదీష్ ఘాటుగా ప్రశ్నించారు. చంద్రబాబు ఆరోగ్యం పైన డాక్టర్లు వివరణ ఇవ్వవలసి ఉన్నప్పటికీ, సబ్ జైలర్ హెల్త్ బులిటెన్ విడుదల చేయడం ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.. ఆయన వయస్సును దృష్టిలో పెట్టుకొని, ఆయన అనారోగ్యానికి గురవడం రాష్ట్ర ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో ఆందోళన చెందుతున్నారని, తక్షణమే ఆయనను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తీసుకువెళ్లి ఆయన ఫ్యామిలీ డాక్టర్లతో మెరుగైన వైద్యం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశంపార్టీ నాయకులు.. బోడి వెంకట్రావు, కుప్పిలి జగన్మోహన్రావు,విల్లూరి రమణబాబు, అక్కిరెడ్డి రమణబాబు మల్ల గణేష్ బుద్ధ భువనేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరువాత జరుపా బోయే రైతు సంఘం మొదటి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి పల్లి అప్పలరాజు శనివారం జరిగిన ఓ పత్రికా సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి మాట్లా డుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు అనకాపల్లి లోని కోడుగంటి గోవిందరావు ప్రాంగణం దగ్గర నుంచి రోటరీ క్లబ్ వరకు ర్యాలీగా వెళ్లి, రోటరీ క్లబ్ వద్ద జరిగే బహిరంగ సభలో పాల్గొ0టామన్నారు. ఈ సభకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. వి. వి.ప్రసాద్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు, జిల్లా రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అని, రైతు లేకపోతే మనుగడ లేదని చెప్తున్న ఈ ప్రభుత్వాలు రైతులను చిన్నచూపు చూసే పద్ధతి అవలంబిస్తున్నాయిని తెలిపారు. కనీసం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులతో కుదేలవుతున్నారు అని తెలియజేశారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రైతులకు ఒకేసారి 2,50,000 వరకు రుణమాఫీ చేయాలని అదే పద్ధతిలో విత్తనాలు పురుగుమందులు 90% సబ్సిడీపై ఇవ్వాలని వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ బిగించకూడదని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఈ మహాసభనే ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా నిర్ణయాలు తీసుకొని రైతుకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కావున రైతులు, వ్య.కా.సం.లు అందరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలతో ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో జూ రెడ్డి.కొండబాబు. కిల్లి గణేష్ కర్రి శ్రీనివాసరావు .మరియు రైతులు పాల్గొన్నారు

సోమలింగపాలెంలో టీడీపీ ఆధ్వర్యంలో 'బాబుతో నేను'

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామంలో బాబుతో నేను అను కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడుకు జరిగిన అన్యాయంపై కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గల నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును ఈ వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టి నేటికి 35 రోజులైందని, ఈ మధ్యకాలంలో చూస్తుంటే చంద్రబాబు నాయుడు అస్వస్థకు గురి అయ్యారని తెలుస్తుందన్నారు. ఆయన ఆరోగ్య విషయంలో తమకు ఎన్నో సందేహాలు కలుగుతు న్నాయని, మాజీ సీఎంకు ఇవ్వవలసిన కనీస వసతి సౌకర్యాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం చంద్రబాబునాయుడు కావాలనే ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. శనివారం నాడు ఆయన కుటుంబ సభ్యులు ములాఖాత్ అయిన సందర్భంగా వారి ముఖంలో మనోవేదన కనబడుతుందని అన్నారు. దేశం పార్టీ నాయకులు మరి కార్యకర్తలు అందరూ ప్రజలలో ఉండి చైతన్యం కలిగించే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసేంతవరకు ప్రతి ఒక్కరు కష్టపడ్డ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వ ధర్మార్గం ప్రజలకు వివరించి, చంద్రబాబు నాయుడు చేసిన కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు మాట్లాడుతూ ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దిదించే వరకు ప్రతి ఒక్కరూ పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ బొద్ధపు రమణ, గోర్లి బాబురావు,యల్లపు శ్రీను,కర్రి స్వామి,పాలమరశెట్టి విశ్వాస్,దొడ్డి రమణ, పెంటకోట రామారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆదుకోండి ఆదరించండి...పరిమితి మించి వైద్యం చేయం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : పది రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. పరిమితి మించి వైద్యం చేయం, ప్రాథమిక చికిత్సలు మాత్రమే నిర్వహిస్తాం. మమ్ములను ఆదుకోండి. అంటూ ఎమ్మెల్సీ అనంత బాబును శనివారం ఆర్.ఎం.పి గ్రామీణ వైద్యులు కలిసి అభ్యర్ధించారు.వివరాల్లోకి వెళితే విలీన మండలాల గ్రామీణ వైద్యులు, కూనవరం, వరరామచంద్రాపురం, చింతూరు, మండలాల గ్రామీణ వైద్యులు రంపచోడవరం, నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయబాస్కర్,(అనంతబాబు) కలిసి తమ, బాధలు,ఇబ్బందులు, సమస్యలు,విన్నవించుకున్నారు. అధికారులు, సూచనలు, ఏనాడు ధిక్కరించ లేదని వారు ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్,ముందు ఏకరువు పెట్టారు మండలంలో, గత 20 ఏళ్లుగా ప్రధమ చికిత్సలు మాత్రమే చేస్తున్నామని, ఎవరోఒక్కరిద్దరు చేసే తప్పులను అందరిపై విధిస్తే బ్రతుకుజీవనం ఏలాని!వారు ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, (ఆనంతబాబు) ముందు ధీనంగా విలపించారు. వరరామచంద్రాపురం మండలంలో రహదారి సౌకర్యాలు లేని రోజుల్లో ఇబ్బందులన్ను ఎదుర్కొంటూ ప్రధమ చికిత్సలు నిర్వహి స్తున్నామని వారు స్పష్టంచేశారు.అన్నీ విషయాలు విన్న ఎమ్మెల్సీ అనంతబాబు, మీ సమస్యల పరిస్కారానికి, అధికారుల సూచనలుతో సమావేశం, ఏర్పాటు చేసి తదుపరి పరిస్కారం, నిబంధనలతో కూడిన ప్రధమ చికిత్సలకు అనుమతికి ఇస్తారని, అంత వరకు సహానం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు నాగేంద్రబాబు, ఎం.సత్తిబాబు, సైదారెడ్డి, వై.రాజు, ముత్యాల భార్గవి, పాత్రా లక్ష్మి, చింతూరు గ్రామీణ వైద్యులు, బి.సాగర్, టి.వెంకన్న, టి.రాజు, కూ నవరం, గ్రామీణ వైద్యులు, ముత్యాల శ్రీనివాసరావు, సురేష్, కిరణ్, ఆర్.రమేష్, నరసింహారావు పాల్గొన్నారు.

ఏఎంసీ క్వాంటమ్ స్మాల్ క్యాప్ ఫండ్ ఆఫర్ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ : క్వాంటమ్ ఎఎంసీ స్మాల్ క్యాప్ ఫండ్ తో న్యూ ఫండ్ ఆఫర్ ప్రారంభించినట్లు వెల్లడించింది. అది సబ్స్క్రిప్షన్ కొరకు సోమవారం, అక్టోబర్ 16 తెరవబడి శు క్రవారం, అక్టోబర్ 27,2023న మూయబడుతుంది. అది స్మాల్-క్యాప్ స్టాక్స్ లో ప్రధానంగా పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ దీనిని చిరాగ్ మెహతా చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ అభిలాషా సతాలే కలిసి నిర్వహిస్తారు. ఈ పథకం ఎస్ అండ్ పీ బీఎస్ ఈ 250 స్మాల్ క్యాప్ టోటల్ రిటర్న్ ఇండెక్స్ కి వ్యతిరేకంగా బెంచ్‌మార్క్ చేయబడుతుంది. స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా మూలధన ప్రశంసలు పొందడం ఈ పథకం యొక్క పెట్టుబడి లక్ష్యం ఈ పథకంలో ప్రత్యక్ష మరియు సాధారణ ప్రణాళిక ఉంటుంది. ఫండ్ మేనేజర్లు స్మాల్ క్యాప్ కంపెనీల ఈక్విటీ మరియు ఈక్విటీ-సంబంధిత ఇన్స్ట్రుమెంట్స్ లో 65 శాతం -100 శాతం కేటాయిస్తారు.

కాఫి మ్యూజియంను సందర్శించిన డిల్లీ బృందం

విశాలాంధ్ర - అరకులోయ : ఒక జిల్లా ఒక పంట పరిశీలనకు డిల్లీ నుండి వచ్చిన ఇన్వెస్ట్ ఇండియా బృందం సభ్యులు శనివారం అరకులోయ కాఫీ మ్యూజియంను సందరి్శంచారు. అంతకు ముందు సుంకరమెట్ట కాఫీ తోటలను పరిశీలించారు. అరకులోయ కాఫీ అద్భుతంగా ఉందని అన్నారు. కాఫీ సాగుకు పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అరకు, అనంతగిరి, మినుములూరు తదితర ప్రాంతాల్లో కాఫీ సాగుకు వాతావరణం అనుకూలంగా ఉందన్నారు. మన్య ప్రాంతంలో ఉన్న గిరిజనులు ఈ వాతావరణం లో జీవనం సాగించడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ స్వచ్ఛమైన ప్రకృతి ఒడిలో స్వచ్ఛమైన గాలి, నీరు, కాలుష్యం లేని వాతావరణం తో పాటు ఆర్గానిక్ వ్యవసాయం మన్యంలో గిరిజన జీవనశైలి ఓ అద్భుతమని చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వర రావు,కాఫీ డిడి రమేష్ జి సీసి డి.ఎంసింహచలం తదితరులు పాల్గొన్నారు.